చిట్టి కథ

- జెన్

స్వర్గం-నరకం

'ఎక్కడుంటారు?
ఏం చేస్తారు?'
అపరిచితురాలు అడిగింది.
'నరకంలో ఉంటాను.
స్వర్గం చూపిస్తాను'
నిర్లిప్తంగా జవాబిచ్చిందామె.
అంతలోనే,
వెతుక్కుంటూ వచ్చాడు..
ఒక విటుడు.

క..న్నీ..ళ్లు!

'మా వాడికి నీళ్లంటే ఇష్టం.
గత కృష్ణా పుష్కరాల
నుంచీ కూడా
నీళ్లలోనే ఉన్నాడు'
ఆ తల్లి బుగ్గలపై
జలజలా కన్నీళ్లు.
నదిలో తేలే..
ప్రతి గుర్తు తెలియని శవంలో
తన కొడుకు గుర్తులు
వెతుక్కుంటుందామె.

బాల్య స్నేహితులు

స్కూల్
లంచ్ రూమ్‌లో..
కాలేజ్
క్యాంటీన్‌లో..
ఆఫీస్
ప్యాంట్రీలో..
కలిసే తిన్నారు.
ఇప్పుడు
ఇంట్లో!

కనిపించుట లేదు

జాతరలో..
ఓ యువకుడు
'కనిపించుట లేదు'
పోస్టర్లు అతికిస్తున్నాడు.
'ఆ ఫొటో మీ అబ్బాయిదా?'
అడిగారు ఎవరో.
'కాదు నాదే.
పదహారేండ్ల క్రితం
ఇదే జాతరలో తప్పిపోయాను.
నా చిన్నప్పటి ఫొటో చూసైనా
అమ్మానాన్న
గుర్తుపడతారని ఆశ'
వివరించాడు.

ఉచితం

అతని బైక్‌తో
అవసరం తీరింది.
ఓ అవసరార్థ ప్రేమకు
బ్రేక్ పడింది.
ఉచిత బస్సు ప్రయాణం
ఎంతపని చేసిందీ?